క్లుప్తంగా

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

సంతమాగులూరు (అద్దంకి): రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన పెట్లూరివారిపాలెం సమీపంలో శనివారం జరిగింది. అందిన సమాచారం ప్రకారం.. మండలంలోని కామేపల్లి గ్రామానికి చెందిన కూరపాటి రామలక్ష్మణుడు (50) తన బైకుపై నరసరావుపేట వెళ్లాడు. పని ముగించుకుని తిరిగి వస్తుండగా పెట్లూరివారిపాలెం సమీపంలో వేగంగా వచ్చిన ప్రైవేట్ అంబులెన్స్ ఢీకొట్టింది. దీంతో రామలక్ష్మణుడు కింద పడి తీవ్రగాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు అక్కడికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదుతో మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం వైద్యశాలకు తరలించారు.

జీజీహెచ్‌లో క్రిటికల్ కేర్ బ్లాక్ ప్రారంభం

ఒంగోలు వన్‌టౌన్: ఒంగోలులోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ (జీజీహెచ్)లో 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్‌ను వర్చువల్‌గా ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రి జేపీ నడ్డా, ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ శనివారం ప్రారంభించారు. జీజీహెచ్‌లో ప్రత్యక్షంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి పాల్గొని మాట్లాడారు. పీఎం–ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ పథకం కింద రూ.23.75 కోట్ల వ్యయంతో క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మించినట్లు తెలిపారు. మరో రెండు వారాల్లో ప్రజలకు పూర్తిస్థాయి వినియోగంలోకి వస్తుందన్నారు. కార్యక్రమంలో జేసీ కల్పనా కుమారి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఎమ్మెల్యేలు జనార్దనరావు, విజయ్ కుమార్, పీడీసీసీబీ చైర్మన్ సీతారామయ్య, బీజేపీ అధ్యక్షుడు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలులోని కొప్పోలు చాకలికుంట చెరువులో టీడీపీ నాయకులు అక్రమంగా మట్టి తవ్వి ట్రాక్టర్లతో తరలిస్తున్న దృశ్యాలు

మట్టి.. కొల్లగొట్టి..!

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మొదలు జిల్లావ్యాప్తంగా సహజ వనరుల దోపిడీకి తెరలేపింది. ఎక్కడ చూసినా ఇసుక, మట్టి, గ్రావెల్ అక్రమ తవ్వకాలు, రవాణా జరుగుతోంది. టీడీపీ, జనసేన నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టుకుని విచ్చలవిడిగా దందా చేస్తున్నారు. ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ అక్రమంగా తవ్వకాలకు పాల్పడుతున్నారు. జేసీబీలు, ట్రాక్టర్లు, టిప్పర్లతో వాలిపోతూ ఎంతో విలువైన సహజ సంపదను కొల్లగొడుతున్నారు. గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా చెరువులు, నదుల రూపురేఖలే మారుస్తున్నారు. కోట్ల రూపాయల విలువైన వనరులను దోచుకోవడమే కాకుండా ఆయా ప్రాంతాల్లో భారీ గుంతలు పెడుతూ ప్రమాదకర పరిస్థితులకు కారణమవుతున్నారు. లోతుగా తవ్వకాలు చేసిన ప్రాంతాల్లో వర్షం నీరు నిలిచి స్థానికులను బలితీసుకుంటున్నా పట్టించుకునేవారు లేకుండా పోతున్నారు. ఒంగోలు చెరువుకొమ్ముపాలెంలో మట్టి తవ్వకాల కారణంగా ఏర్పడిన కుంటలో చేరిన వర్షం నీటిలో పడి ఇటీవల చిన్నారులు మృతిచెందారు. అయినప్పటికీ అక్రమ తవ్వకాలపై చర్యలు తీసుకునేవారు లేరంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. అక్రమార్కులకు అధికార పార్టీ ప్రజాప్రతినిధులు అండగా నిలుస్తుండటంతో అధికారులు సైతం కిమ్మనకుండా ఉండిపోతున్నారు. దాన్నే ఆసరాగా చేసుకుని అధికారులు, సిబ్బంది సైతం అవినీతికి పాల్పడుతున్నారు. ఎవరికి ముట్టజెప్పాల్సినవి వారికి అందిస్తూ అక్రమార్కులు మరింతగా రెచ్చిపోతున్నారు. వీటన్నింటిపై సాక్షి దినపత్రికలో ఎన్నో కథనాలు, ఫొటో స్టోరీలు ప్రచురితమైనా.. స్పందించేవారు, అక్రమాలకు అడ్డుకట్ట వేసే వారు కరువైపోయారు. కలెక్టర్, ఎస్పీలతో పాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులైనా స్పందించి జిల్లాలో ఇసుక, మట్టి, గ్రావెల్ అక్రమ తవ్వకాలు, రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

– స్టాఫ్ ఫొటోగ్రాఫర్, ఒంగోలు

చెరువుకొమ్ముపాలెంలోని కుంటలో అక్రమంగా గ్రావెల్ తవ్వకాలతో ఏర్పడిన గుంతలో చేరిన వర్షం నీటిలో పడి గత జూన్ నెలలో చిన్నారులు మృతిచెందిన ప్రదేశం (ఫైల్)

అక్రమ తవ్వకాల కారణంగా కొప్పోలు చాకలికుంట చెరువులో ఏర్పడిన భారీ గుంత

కొప్పోలు చాకలికుంట చెరువులో అక్రమంగా తవ్విన మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్లు

ఓ ప్రైవేటు స్థలంలో అన్‌లోడ్ చేస్తున్న చాకలికుంట మట్టి

రాగితీగ చోరీ నిందితులను పట్టుకున్న ప్రజలు

పెద్దారవీడు: మండలంలోని తోకపల్లి సమీపం తీగలేరు కాలువ వద్ద ట్రాన్స్‌ఫార్మర్‌లో రాగి తీగను మంటల్లో కాల్చుతున్న వారిని గ్రామస్తులు పట్టుకొని పోలీసులకు అప్పజెప్పారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం అర్ధరాత్రి సమయంలో గ్రామం సమీపంలో మంటలు కనిపించడంతో ప్రజలు అప్రమత్తమయ్యారు. సంఘటన స్థలానికి చేరుకున్నారు. అక్కడ ఇద్దరు దొంగలు రాగి తీగలను కాలుస్తూ కనిపించడంతో వారిని పట్టుకొని పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వారి వద్ద ఉన్న ద్విచక్ర వాహనంతో పాటు రాగి తీగలను స్వాధీనం చేసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పోలీసుల విచారణలో నిందితులు తిమ్మాపురం గ్రామానికి చెందిన ఆంజనేయులు, శ్రీనుగా తేలింది. రైతుల పొలాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను పగులకొట్టి అందులో ఉన్న రాగి తీగలు తీసుకొచ్చి నట్లు తేలిందని పోలీసులు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

తోకపల్లి వద్ద కాల్చిన రాగి తీగలు

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

యర్రగొండపాలెం: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన త్రిపురాంతకం మండలం డీవీఎన్ కాలనీ వద్ద శనివారం జరిగింది. లేల్లపల్లి గ్రామానికి చెందిన పల్లెపోగు శేఖర్‌బాబు (21) తన అమ్మమ్మ ఊరు గుట్ల ఉమ్మడివరానికి మోటారు బైక్‌పై వెళ్లి వస్తున్న సమయంలో కంభం నుంచి విజయవాడకు వెళ్తున్న కారు డీవీఎన్ కాలనీకి సమీపంలో ఢీకొంది. ప్రమాదంలో శేఖర్‌బాబు అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

భార్యపై ఇనుప రాడ్డుతో దాడి

అద్దంకి: భార్యపై భర్త ఇనుప రాడ్డుతో దాడి చేసి గాయపరిచాడు. ఈ సంఘటన పట్టణంలోని కట్టకిందపాలెంలో శనివారం రాత్రి జరిగింది. అందిన సమాచారం ప్రకారం ..కట్టకిందపాలేనికి చెందిన బి.రమాదేవి, పేతురు భార్యాభర్తలు. వీరిద్దరి మధ్య అప్పుడప్పుడూ గొడవలు జరుగుతూ ఉన్నాయి. ఈ క్రమంలో భార్యపై అనుమానపడిన భర్త పేతురు ఇనుప రాడ్డుతో దాడి చేసి ఆమెను గాయపరిచాడు. తీవ్రంగా గాయపడిన తర్వాత తనే భార్యను వైద్యశాలకు తరలించాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గాయపడిన రమాదేవి

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

గుడ్లూరు: గుర్తుతెలియని వాహనం ఢీకొని ముగ్గురికి గాయాలైన సంఘటన 16వ నంబర్ జాతీయ రహదారిపై గుడ్లూరు మండలంలోని మోచర్ల–వీరేపల్లి గ్రామాల మధ్య శనివారం జరిగింది. నెల్లూరు జిల్లా తుమ్మలపెంటకు చెందిన ముగ్గురు వ్యక్తులు బైకుపై ఉలవపాడు వచ్చి తిరిగి వెళ్తున్నారు. మోచర్ల–వీరేపల్లి మధ్యలో గుర్తుతెలియని వాహనం వెనుక నుంచి ఢీకొట్టడంతో ముగ్గురూ గాయపడ్డారు. వారిని 108 వాహనంలో కావలి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కాగా, ఈ ప్రమాదంపై తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని గుడ్లూరు ఎస్సై వెంకట్రావు తెలిపారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచ్, 3వ అంతస్తు, కె.ఎఫ్.సి. సూర్యప్రకాష్ స్క్వేర్ అప్‌స్టెయిర్, గురునానక్ నగర్ రోడ్, ఎన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ-520 008. ఆం.ప్ర. ఫోన్: 0866-2546922

అధీకృత అధికారి వివరాలు : పేరు : శ్రీ పి. శ్రావణ్ కుమార్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం : 81217 65159, ఆస్తి తనిఖీ కొరకు : 77082 27771

ఇ-వేలం అమ్మకం ప్రకటన

రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002. (సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద బ్యాంకుకు చార్జ్ చేసిన స్థిరాస్తుల అమ్మకం)

SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(4) క్రింద స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు దిగువ తెలిపిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. బ్యాంక్ బకాయిలు రాబట్టుకొనుటకొరకు దిగువ తెలిపిన చార్జ్ చేయబడిన ఆస్తి ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా మరియు అక్కడ ఏమున్నదో అది మరియు ఉన్నది ఉన్నట్లు ప్రాతిపదికన మరియు దిగువ తెలిపిన నియమనిబంధనలపై ఇ-వేలం (SARFAESI యాక్ట్, 2002 క్రింద) వేయబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

రుణగ్రహీత పేరు మరియు చిరునామా : 1) M/s. SK ఎక్స్‌పోర్ట్స్, భాగస్వామ్య సంస్థ, సర్వే నెం. 252/2ఎ, ఉప్పలపాడు గ్రామం, పొదిలి మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523 253, **2) శ్రీమతి గురక వెంకట నరసమ్మ, మేనేజింగ్ పార్ట్‌నర్**, భర్త : కోటేశ్వరరావు, ఉప్పలపాడు గ్రామం పొదిలి మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523 253, **3) శ్రీమతి షేక్ కరిష్మా, పార్ట్‌నర్**, భర్త : కౌసర్ అలీ, డి.నెం.15/1173-2, నంజీవనగర్, తాడిపత్రి టౌన్, అనంతపురం జిల్లా, ఆంధ్రప్రదేశ్-515 411, **22-06-2026 నాటికి బకాయి మొత్తం : రూ. 44,18,984/-** + తదుపరి వడ్డీ మరియు వ్యయాలు, ఛార్జీలు, ఇతర ఖర్చులు మొ.వి.

స్థిర ఆస్తి / ఆస్తుల వివరణ

రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 4897/2017, తేది. 21-12-2017 ప్రకారం ఉప్పలపాడు గ్రామ పంచాయితీ, పొదిలి మండలం, పొదిలి SRO వద్ద గల మా ద్వారా ఫైనాన్స్ చేయబడిన అక్కడ గల ప్లాంట్ మరియు మెషినరీతో పాటు రూఫ్ షెడ్ మరియు సిసి. రూఫ్ గ్రౌండ్‌ఫ్లోర్ నిర్మాణంతో పాటు సర్వే నెం. 252/2ఎ వద్ద గల సైట్‌లో ఎ. 0-47 1/2 విస్తీర్ణం గల ఆస్తి యావత్తు. షెడ్యూల్ ఆస్తి M/s. SK ఎక్స్‌పోర్ట్స్, ఉప్పలపాడు, మేనేజింగ్ పార్ట్‌నర్ : శ్రీమతి గురక వెంకట నరసమ్మ, భర్త : కోటేశ్వరరావు, మరియు శ్రీమతి షేక్ కరిష్మా భర్త : కౌసర్ అలీకి చెందినది. సరిహద్దులు : **ఉత్తరం** : కాకర్లరోడ్, **దక్షిణం** : పొదిలి యలమంద మరియు ఇతరుల భూమి, **పశ్చిమం** : గురక గురవయ్య భూమి, **ఉత్తరం** : బూచి యల్లమందారెడ్డి భూమి.

రిజర్వు ధర : రూ. 63,00,000	బయానా : రూ. 6,30,000/-	బిడ్ గుణకాంక మొత్తం : రూ. 10,000/-

ఇ-వేలం తేది : 07-10-2026 సమయం : ఉదయం 11.00 గం॥ నుండి సాయంత్రం : 4.00 గం॥

ఆస్తి తనఖా తేదీ మరియు సమయం : 15-09-2026 నుండి 06-10-2026 వరకు ఉ. 10.00 నుండి సా. 4.00 గం.వరకు

ఇ-వేలం యొక్క నియమనిబంధనలు దిగువ విధంగా ఉన్నాయి.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ : www.sbi.co.in/web/ sbi-in-the-news/auction-notices లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, బయానా, వేలం వివరాలు మొ.వాటి కోసం దర్శించండి : సర్వీస్ ప్రొవైడర్ : M/s PSB Alliance యొక్క https://baanknet.com/eauction-psb/x-login మరియు M/s. Baanknet ఇ-వేలం పోర్టల్: https://baanknet.com & టోల్ ఫ్రీ నంబరు : +91-8291220220, మెయిల్ ఐడి : support.BAANKNET@psballaince.com.

2. వర్తించే స్టాంప్ సుంకాలు/ అదనపు స్టాంప్ సుంకం / ట్రాన్స్‌ఫర్ చార్జీలు, రుసుము మొ.వి మరియు అన్ని చట్టబద్ధమైన/ చట్టబద్ధంకాని బకాయిలు, పన్నులు, రేట్లు, అసెస్‌మెంట్ చార్జీలు, ఫీజు మొ.వాటిని కూడా కొనుగోలుదారే భరించవలెను.

గమనిక : ఆసక్తి గల బిడ్డరు ఇ-వేలం ముగింపుకు ముందుగా PSB Alliance తో ప్రీ-బిడ్ బయానా డిపాజిట్ చేయాలి. PSB Alliance's బ్యాంక్ ఖాతాలో చెల్లింపు స్వీకరించిన తర్వాత మాత్రమే బిడ్డరుకు ప్రీ-బిడ్ బయానా క్రెడిట్ చేయబడుతుంది మరియు ఇ-వేలం వెబ్‌సైట్‌లో అట్టి సమాచారం అప్‌డేట్ చేయబడుతుంది. దీనికి బ్యాంకింగ్ ప్రక్రియ ప్రకారం కొంత సమయం పడుతుంది, కనుక బిడ్డర్లు తమ స్వంత ప్రయోజనం దృష్ట్యా ఆఖరి నిమిషంలో ఏవైనా సమస్యలను నివారించుటకు తగినంత ముందుగా ప్రీ-బిడ్ బయానా మొత్తాన్ని దాఖలు చేయవలసిందిగా సూచించబడుచున్నారు. అమ్మకానికి ఆదాయపన్నుచట్టంలోని సెక్షన్ 194-1ఎలోని నిబంధనలు వర్తిస్తాయి.

తేది : 12-09-2026 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం : విజయవాడ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

- ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన తగిన చర్యలు చేపట్టాలి
- లేకుంటే 21 నుంచి మూడు రోజుల పాటు ఆందోళనలు
- రైతు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణయ్య హెచ్చరిక

కరువు ప్రణాళిక ప్రకటించాలి

ఒంగోలు సిటీ: రాష్ట్రంలో తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి సమగ్ర కరువు ప్రణాళిక ప్రకటించాలని, యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు వి.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఈ నెల 21 నుంచి మూడు రోజులపాటు రైతు, వ్యవసాయ కార్మిక, వృత్తి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఒంగోలులోని సుందరయ్య భవన్‌లో రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పమిడి వెంకటరావు, జుజ్జూరి జయంతిబాబుతో కలిసి శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో కృష్ణయ్య మాట్లాడారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 55 శాతం లోటు వర్షపాతం నమోదైందని తెలిపారు. దాదాపు 80 శాతం భూముల్లో విత్తనాలు విత్తలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. విత్తిన పంటల్లోనూ 90 శాతం వరకు ఎండిపోయే దుస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంతటి తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నా ప్రభుత్వం తగిన స్థాయిలో స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. కరువు ప్రభావంతో రైతులు, వ్యవసాయ కార్మికులు, పశుపోషకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు.

ప్రభుత్వం బాధ్యత వహించాలి...

రాష్ట్రంలో కరువు పరిస్థితులకు ప్రభుత్వ విధానాలే ప్రధాన కారణమని కృష్ణయ్య విమర్శించారు. మూడునాలుగు దశాబ్దాలుగా రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ఇచ్చిన హామీలకు, చేసిన ప్రకటనలకు ఇప్పుడు జవాబు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. రాయలసీమకు 500 టీఎంసీల నీరు, గోదావరి నుంచి 1,000 టీఎంసీల నీరు సముద్రంలో వృథాగా కలుస్తున్నట్లు ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇంతటి నీటి వనరులు అందుబాటులో ఉన్నప్పటికీ కరువుతో రైతులు అల్లాడటం పాలకుల వైఫల్యానికి నిదర్శనమన్నారు. ప్రతిపాదించిన 56 చిన్న నీటి ప్రాజెక్టులపై ఎన్నోసార్లు ప్రకటనలు, శంకుస్థాపనలు జరిగినా వాటి పురోగతి లేదన్నారు. కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రిని వాటర్ మ్యాన్‌గా ప్రశంసిస్తూ సాగునీటి రంగంలో కొత్త పాలసీ ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. రైతుకు ఉచితంగా సాగునీరు అందించబోమన్న ప్రభుత్వ వైఖరి దేశానికి అన్నం పెట్టే అన్నదాతల ప్రయోజనాలకు విరుద్ధమని విమర్శించారు.

పోలవరం, వెలిగొండ ప్రాజెక్టుల నీటిపై స్పష్టత ఇవ్వాలి...

రైతులకు సాగునీరు అందించలేని ప్రభుత్వం.. పోలవరం నీటిని విశాఖపట్నంవైపు ఎందుకు మళ్లిస్తోందో స్పష్టం చేయాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. గూగుల్ డేటా సెంటర్ వంటి పారిశ్రామిక అవసరాలకు నీటి కేటాయింపులపై కూడా ప్రభుత్వం ప్రజలకు పూర్తి వివరాలు వెల్లడించాలని కోరారు. వెలిగొండ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి సాగు, తాగునీటి అవసరాలు తీర్చేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టుల నిర్మాణంలో జరిగిన జాప్యానికి ప్రభుత్వం బాధ్యత వహించాలని, కరువు ప్రభావిత ప్రాంతాల్లో తక్షణ ఉపశమన చర్యలతో పాటు దీర్ఘకాలిక కరువు నివారణ ప్రణాళికలు అమలు చేయాలని కోరారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న రైతు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణయ్య

పంటలకు మద్దతు ధర.. ఉచిత విత్తనాలు ఇవ్వాలి...

రాయలసీమలో రైతులు పండించిన పత్తి, పెసర, తదితర పంటలకు ప్రభుత్వం వెంటనే మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేయాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఆరుతడి పంటల సాగుకు అవసరమైన విత్తనాలను రైతులకు ఉచితంగా అందించాలని కోరారు. కరువు కారణంగా పశువులకు మేత, నీటి కొరత తీవ్రంగా ఏర్పడిందన్నారు. రాయలసీమలో గొర్రెలు, మేకలు తాగునీరు, మేత కోసం 50 కిలోమీటర్ల వరకు తరలివెళ్లాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మూగ జీవాలకు తాగునీరు, మేత అందించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

కరువు ఉన్నంతకాలం ఉపాధి పనులు కల్పించాలి...

బాపట్ల జిల్లాలోని 15 గ్రామాల్లో తమ సంఘం పరిశీలన జరిపిందని, వ్యవసాయ కార్మికులకు పనులు కల్పించడంలో తీవ్ర ఇబ్బందులున్నట్లు గుర్తించామని కృష్ణయ్య తెలిపారు. కరువు పరిస్థితులు కొనసాగినంతకాలం వ్యవసాయ కార్మికులకు ఉపాధి కల్పించేలా చర్యలు చేపట్టాలని కోరారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వం నుంచి అదనపు నిధులు సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు.

రైతుల రుణాలు రద్దు చేయాలి...

రైతుల రుణాలను తక్షణమే రద్దు చేయాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రూపాయల రుణమాఫీ చేస్తున్న ప్రభుత్వాలు.. దేశానికి అన్నం పెట్టే రైతుల రుణాల విషయంలో ఎందుకు వెనుకడుగు వేస్తున్నాయని ప్రశ్నించారు. అదానీ, అంబానీలే దేశానికి అవసరమా..? అన్నదాతలు అవసరం లేదా..? అని నిలదీశారు. పొగాకు పంటకు గిట్టుబాటు ధర విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఐటీసీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వ్యవసాయ విద్యుత్ మీటర్లను వ్యతిరేకించి విశాఖపట్నంలో కేసు వేసిన చంద్రబాబు.. అధికారంలోకి వచ్చిన తర్వాత అదే సంస్థకు రూ.2,500 కోట్లు ఎలా చెల్లిస్తారని ప్రశ్నించారు. ఈ అంశంపై అవసరమైతే న్యాయపోరాటం చేస్తామని తెలిపారు.

22–ఏ భూముల సమస్య పరిష్కరించాలి...

రాష్ట్రంలో 22–ఏ కింద లక్షల ఎకరాలను నిషేధిత భూముల జాబితాలో చేర్చారని కృష్ణయ్య విమర్శించారు. ఈ సమస్యను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి రైతులకు భూములపై హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. కరువు నివారణ చర్యలపై ప్రభుత్వం వెంటనే కార్యాచరణ ప్రకటించాలని, రైతులు, వ్యవసాయ కార్మికులు, పశుపోషకులను ఆదుకునేలా ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని కోరారు. లేనిపక్షంలో ఈ నెల 21 నుంచి మూడు రోజులపాటు చేపట్టనున్న ఆందోళనలను రాష్ట్రవ్యాప్తంగా ఉధృతంగా నిర్వహిస్తామని కృష్ణయ్య హెచ్చరించారు.

బైకు చోరీ కేసులో ముగ్గురికి సంకెళ్లు

దొనకొండ: బైకు చోరీ కేసులో ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ ఎల్.రామకృష్ణ శనివారం వెల్లడించారు. ఆయన కథనం ప్రకారం..పల్నాడు జిల్లా ఈపూరు మండలం ఇనుమెర్ల గ్రామానికి చెందిన వడ్డే సైదుబాబు ఏడాది నుంచి మండలంలోని ఇండ్లచెరువులో గుంటూరు వాసి సేలం రవికి చెందిన పొలంలో కూలి పని చేస్తూ దొనకొండ ఆర్ఎంపీ కొండలు ఇంట్లో అద్దెకు ఉంటున్నాడు. సైదుబాబు బైకుపై రోజూ ఇండ్లచెరువు వెళ్లి పొలంలో పని ముగించుకుని దొనకొండ వస్తుంటాడు. రెండు నెలల క్రితం రాత్రి ఇంటి ముందు మోటార్ సైకిల్‌ను పార్కు చేసి ఇంట్లో నిద్రిస్తున్నాడు. మరుసటి రోజు ఉదయం 5 గంటలకు లేచి చూడగా ఇంటి ముందు ఉండాల్సిన మోటార్ సైకిల్ కనిపించలేదు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నిందితులు కొనకనమిట్ల మండలం వెలిగండ్ల గ్రామం నివాసి పి.రమేష్, ఇట్ల వంశీ, దొనకొండ మండలం ఆరవల్లిపాడు గ్రామానికి చెందిన పి.శివయ్యలను పోలీసులు శనివారం అరెస్టు చేశారు. మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. కేసును త్వరితగతిన ఛేదించిన ఎస్‌ఐ రామకృష్ణను, సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

నిందితులతో పోలీసులు

మహిళ మెడలో బంగారు చైను అపహరణ

అద్దంకి రూరల్: మహిళ మెడలో బంగారు చైనును లాక్కెళ్లిన సంఘటన శనివారం జరిగింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు సీఐ సుబ్బరాజు కేసు నమోదు చేశారు. సీఐ కథనం ప్రకారం..అద్దంకి మండలం శ్రీనివాసనగర్‌లో నివాసం ఉంటున్న రావి నాగమ్మ ఇంటి వద్దకు స్కూటీపై ఇద్దరు దుండగులు వచ్చి శుభలేఖలు ఇవ్వాలని ఆమెతో మాట్లాడారు. ఆ తర్వాత మంచినీరు ఇవ్వమని అడిగారు. ఆమె మంచినీరు తెచ్చి ఇస్తుండగా మెడలోని 4 సవర్ల బంగారు నాన్‌తాడును లాక్కొని స్కూటీపై ఉడాయించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

బాధితురాలితో మాట్లాడుతున్న సీఐ సుబ్బరాజు

ఉపాధ్యాయుడిపై పోక్సో కేసు నమోదు

గిద్దలూరు రూరల్: మార్కాపురం జిల్లా గిద్దలూరు పట్టణంలోని ఓ ప్రైవేటు స్కూల్లో ఉపాధ్యాయుడిపై పోక్సో కేసు నమోదైంది. స్కూల్లో చదువుతున్న ఓ బాలిక పట్ల ఉపాధ్యాయుడు ఖాజావలి తరచూ అసభ్యంగా ప్రవర్తిస్తూ వేధిస్తున్నాడని బాలిక తన తల్లిదండ్రులకు చెప్పడంతో వారు విద్యార్థినిని తీసుకుని శనివారం పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Education

DISTANCE ADMISSIONS

■ గీతం డిగ్రీ కాలేజి, ఒంగోలు CLISc, B.A., B.Com, B.Sc, MSW, MLISc, M.A, M.Sc, M.Com, MHRM, M.B.A & M.C.A, కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. సంప్ర: ✆ 98491 24970. [O-802431]

Real Estate

PLOT FOR SALE

■ కందుకూరులో పోస్టుఆఫీసుకి RTC బస్టాండుకి మధ్యలో 150 గదుల స్థలం అమ్మకానికి కలదు. వివరములకు సంప్రదించండి: 9959455005, 9000025554. [NA-7573]

వ్యవసాయ భూమి అమ్మబడును

■ 7 1/2 ఎకరాలు వ్యవసాయ భూమి, మేదరమెట్ల శ్రీభ్రమరా వెంచర్ వెనుక, ఎర్రబాలెం గ్రామం, కొరిశపాడు(మం)లో ఎకరా 18 లక్షలకు అమ్మబడును. సంప్ర॥ ✆ 97035 10375. [O-802419]

LAND FOR SALE

■ Guntur Chowdavaram, Nr. NH Road, SBI Back side, Opp. RVR Engg. College, 2.05 Acers W/F Developmed area. Urgent Sale. Ph : 98851 80930 [V- 7018]

Services

BUSINESS OFFER

■ AI POWERED BOT SERVICE For MT5. 100% Fully Automatic gold Trading. www.eagoldpro.com (required partners also) Call : 9030402605 [H-805615]

Wanted

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ కందుకూరులో పనిచేయుటకు మార్కెటింగ్ స్టాఫ్, లేడీ టెలీకాలర్స్, డేటా కలెక్షన్ ఏజెంట్స్ కావలెను. ✆ 88972 22547. [O-802428]

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ ఒంగోలులో పనిచేయుటకు మార్కెటింగ్ స్టాఫ్, లేడీ టెలీకాలర్స్, డేటా కలెక్షన్ ఏజెంట్స్ కావలెను. ✆ 91157 73777 88899 92546. [O-802429]

■ భారత్ రైస్ మార్ట్, కొత్తపట్నం బాస్టాండ్ రైతు బజారు ఎదురు ఒంగోలు నందు పనిచేయుటకు వర్కర్లు కావలెను. వివరాలకు సంప్ర॥ ✆ 75699 45595 [O-802424]

■ ఫ్రీ నర్సింగ్ + మెడికల్ టెక్నిషియన్, కంప్యూటర్ కోర్సు 3 నెలలు శిక్షణ ఇచ్చి జాబ్ చూపించబడును ఉచితభోజన+వసతి, వ:18-28 సం॥ అ:ఇంటర్ తో మెడికల్ నాలెడ్జ్ ✆ 9133 444 985 /80 [G-803095]

■ గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు వార్డెన్స్, హాస్టల్ ఇన్‌ఛార్జ్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 13000/- నుండి 16000/- వరకు ఇవ్వబడును. (ఉచిత భోజనము వసతి కల్పించబడును) విద్యా అర్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 23 నుండి 45 సంవత్సరముల మధ్య ఉండవలెను. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 91546 93478 [G-6975]

■ ఒమెగా హోంకేర్‌లో వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు ఇంటి/వంటపని చేయుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి భోజనం. జీ: 20K. Ph: 8977639663/ 8977639662. [HA-796295]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

క్లాసిఫైడ్స్

వివరాలకు సంప్రదించండి :
క్లాసిఫైడ్స్ : ఒంగోలు
90102 02762